**సా**యంకాలం ఐదు గంటలు దాటింది.

సూర్యుడు పశ్చిమాద్రివైపు పరుగులు తీస్తున్నాడు. ఆకాశం అరుణవర్ణం దాల్చి ఎంతో అందంగా, వాతావర్ణం చల్లబడి ఆహ్లాదకరంగా ఉంది.

ఆరోజు ఆదివారం కావటాన సురేంద్ర ఇంటిదగ్గరే ఉన్నాడు.

"శిరి ఓకప్పు కాఫీ ఇస్తే నేను అలా బయటకు వెళ్ళి వస్తాను" అన్నాడు భార్యని పిలుస్తూ.

"ఏమిటి జోకా! లేక మర్చిపోయావా?" అంది విసుగ్గా కప్పు టీపాయిమీద ఎత్తిపెడుతూ.

"మైగాడ్ ఏమిటా విసుగు? అతమీద కోపం దుత్తమీద అన్నట్లు. పాపం ఆ కప్పు పగిలిపోతుంది" భార్యని ఉడికిస్తున్న ధోరణిలో

"మరేం ఫర్వాలేదు. పగిలితే క్రొత్తది తేవడానికి మీరున్నారుగా!"

"ఏమి చెప్పినా గుర్తుండదు. ఉదయం మా ఫ్రెండ్ ఫోన్ చేసింది కదా! మనల్ని రమ్మని అప్పుడే మర్చిపోయారా?"

బుంగమూతిపెట్టి ముఖం ప్రక్కకు తిప్పుకుంటూ అందామె.

"నువ్వు కోపంలో ఎంతందంగా ఉంటావో? ముఖ్యంగా ఈ బుంగమూతి బుల్లెమ్మ గెటప్‌లో....ఐ లైకిట్–నిన్ను చూడాలనే చిన్న యాక్షన్–మేడమ్‌గారి కోపం పోయినట్లేనా? ప్లీజ్ స్మైల్" అన్నాడు హస్కీ వాయిస్‌తో

ఆమె నవ్వింది విరబూసిన జాజులు రాలినట్లు.

"ఏమండి...ప్లీజ్ ఫైవ్ మినిట్స్‌లో రడీ అవుతాను. మా ఫ్రెండ్ ఎదురు చూస్తుంది. ఎన్నో రోజులయ్యింది తనని కలిసి"

"అవును–మీ ఫ్రెండ్ ఐ.పి.ఎస్. ట్రైనింగ్‌కి వెళ్ళినప్పట్నుంచి కల్సుకోలేదు" అన్నాడు తనూ నవ్వేస్తూ.

"వసంతకి ఎంతైనా ఎడ్వెంచర్స్ అంటే చాలా ఇష్టం. చిన్నప్పటినుంచి అంతే"

"మీ వెచ్చెలి భావాల గురించి వర్ణిస్తూ ఇప్పుడు ఫ్లాష్‌బ్యాక్‌లోకి వెళతావా!"

"సారి బాబూ తప్పయిపోయింది, మన్నించండి" అంది నాటక ఫక్కీలో.

ఆమె వెళ్ళినవైపే చూస్తూ టీపాయిమీది వీక్లీ తీసుకున్నాడు. సురేంద్ర, శిరీషలది ఎంతో అన్యోన్యమైన దాంపత్యం. పెద్దలు కుదుర్చి చేసిన పెళ్ళి అయినా ఒకరంటే ఒకరికి ఎనలేని ప్రేమ ప్లస్ అభిమానం ఈక్వల్‌టు అనురాగం. వారి కాపురం మూడుకోట్ల ముద్దులు, ఆరుకోట్ల నవ్వులుగా సాగిపోతుంది. వివాహం జరిగి ఏడెనిమిది సంవత్సరాలు. ఇద్దరు పిల్లలు కూడా–ఒక పాప, బాబు. తాతయ్య, నాయనమ్మల దగ్గరుండి చదువుకుంటున్నారు. సురేంద్రకి ఈమధ్యనే ఇక్కడికి ట్రాన్స్‌ఫర్ అయ్యింది. పది నిమిషాల తర్వాత స్కూటర్‌మీద బయలుదేరారు. వారికి తెలియదు పెద్ద ప్రమాదం జరగబోతుందని. ఈవినింగ్ టైమ్ అవ్వడంతో రోడ్లన్నీ చాలా (రద్దీ)గా ట్రాఫిక్‌గా వున్నాయి. ఎదురుగా వస్తున్న వెహికల్‌కి దారి ఇస్తూ ప్రక్కకు క్రాస్‌చేయబోయి ఎదురుగా వస్తున్న కారుకి డిష్ ఇచ్చారు. అంతే సురేంద్ర ఓ ప్రక్కకూ, శిరీష మరోప్రక్కకూ ఎగిరిపడ్డారు. శిరీష మీది నుంచి ఓ లారీ తృటిలో దూసుకుపోయింది. హాస్పటల్‌కి తీసుకువెళ్ళకుండానే ఆమె ప్రాణాలు అనంతవాయువుల్లో కల్సిపోయాయి. సురేంద్రకి బలమైన గాయాలు తగిలాయి. మూడు నెలలు కాలగర్భంలో కల్సిపోయాయి. వసంత అప్పుడప్పుడు వచ్చి పరామర్శించి వెళుతుంది. ఆమెకి బాధగా వుంది తనని చూడాలని వస్తూ యాక్సిడెంట్‌కి గురై తన నెచ్చెలి మరణించడం. సురేంద్ర జరిగింది కలా నిజమా అనే సందిగ్ధంలోనే వున్నాడు. భార్య వియోగం భరించలేకున్నాడు. విధి వ్రాతను ఎవ్వరూ తప్పించలేరు. తల్లితండ్రి పిల్లలతో ఇక్కడే వుంటున్నారు కొడుకుని ఒక్కడ్ని ఒంటరిగా వదలలేక. సురేంద్ర ఆఫీసుకి వెళుతున్నాడు కాని యాంత్రికమైన జీవితం అయిపోయింది. అతనికి ఇంట్లోని ప్రతి వస్తువులో శిరీష ప్రతిరూపమే ఆమె జ్ఞాపకాలు మర్చిపోలేక నిజంగా మతిమరుపు వస్తే బాగుండు అనుకుంటున్నాడు.

ఆఫీస్ నుంచి ఇంటికొచ్చిన కొడుక్కి కాఫీ ఇస్తూ "రామనాథంగారు వచ్చివెళ్ళారు" అంది

రామనాథంగారా! ఆయనెవరు? అన్నాడు ప్రశ్నార్థకంగా చూస్తు.

మనకు దూరపు బంధువు. నీకు వరుసకు మామయ్య అవుతాడు ఇది అంతా ఏ ఉపోద్ఘాతం కోసమో అతనికి అర్థంకాలేదు.

"వారి అమ్మాయి లలితను నీకిస్తామని"....

"అమ్మా ఏమిటి నువ్వు మాటాడేది నాకు మళ్ళీ పెళ్ళా?" అన్నాడు ఆశ్చర్యంగా

"ఇందులో ఆశ్చర్యపోవటానికేముంది. నీ వయసెంతని, లలిత బంగారు బొమ్మలా ఉంటుంది.

ఇంకా ఏవేవో మరికొన్ని విషయాలు చెబుతూ కొడుక్కి క్లాస్ తీసుకుందావిడ. ఆ నైట్ నిద్రకు

## హైకూ

మంచులో ఏదో సంభాషణ
నానేవు నడచి వస్తోంది

వానవేలలోంచి
పచ్చని గడ్డిమొనా
కీచురాయి చప్పుడూ

ఓ కీచురాయి చాలు
ఈ చీకటిని
వింపటానికి.

చీకట్లో మిణుగురు గుంపు
నేనూమిణుగురునైతే
బాగుండును

రాత్రి మృదువుగా లేదు
ప్రతి నిమిషం
కీచురాళ్ళ శబ్దం

ఈ కీచురాయి చప్పుడు
చందమామని కూడా
చేరుతోందా?

ఆలోచనలో చూడలేదు
ఇందాక ఎక్కడో
ఆ పసుపు పూలు!

పాట అంచుల పట్టుకొని
పాపాయి
నిద్రలోకి జారింది

సంభాషణలో విరామం
ఎప్పటినుంచో
ఓ కీచురాయి అరుస్తోంది

నేనూ చంద్రుడూ రాత్రీ
మా ఒంటరితనమే
మా పరిపూర్ణత

– బి.వి.వి.ప్రసాద్

పక్రమిస్తూ సురేంద్ర ఆలోచిస్తూ ఓ నిర్ణయానికి వచ్చినట్టు తల పంకించి అలానే రూఫ్‌కేసి చూస్తుండిపోయాడు. వారంరోజుల తర్వాత జరిగిన సంఘటన అది. సురేంద్ర అతని ప్రక్కన వసంత వారి మెడలోని పూలదండలు వారిరువురూ వివాహం చేసుకొన్నారు అని చాటిచెబుతున్నాయి.

"సురేంద్రే ఏమిట్రా ఇది నీకేమైనా మతిపోయిందా? ఓ ప్రక్క నేను సంబంధం కాయంచేస్తుంటే నువ్వు ఇలా"!

"అమ్మా నీకు నాన్నగారికి చెప్పకుండా చేసుకోవటం తప్పే. నన్ను క్షమించండి ముందుగా చెబితే మీరు ఒప్పుకోరని ఇలా చేసాను"

"నాకు తెల్సు. మీరు బాధపడతారని కాని నిదానించి ఆలోచిస్తే మీరు నన్ను అర్థంచేసుకోగలరు. భార్య పోయి మూడు నెలల నిండకుండానే నన్ను మళ్ళీ పెళ్ళి చేసుకోమని వత్తిడి చేశారు"

"నా ఇష్టాఇష్టాలు కనుక్కోకుండా అసలు తెల్సుకోవాలని ప్రయత్నించకుండా, 38 సంవత్సరాలు నిండబోతున్న నాకు నా వయస్సులో సగం కూడా లేని చిన్న పిల్లతో నా పెళ్ళి చెయ్యాలనుకున్నారు"

అఫ్‌కోర్స్ తప్పు మీది కాకపోవచ్చు, డబ్బు లేదనే కాదు. ఎంతో పేదవారమనే తక్కువ భావంతో కట్నకానుకలు ఇచ్చుకోలేక చాలామంది ఆడపిల్లల తల్లిదండ్రులు ఆత్మవంచన చేసుకొని రెండో పెళ్ళి వాడైనా సరే ఇచ్చి, చేతులు దులుపుకోవాలని చూసే తల్లిదండ్రులిది కావచ్చు. తప్పెవరిదైనా శిక్ష అనుభవించేది వారి పిల్లలు.

"వివాహాలు కూడా వ్యాపారంగా మారిన ఈ దేశంలో, తమ కొడుకుల్ని సంతలో పశువుల్లా బేరంపెట్టే పేరెంట్స్ వున్న ఈ రోజుల్లో ఆడపిల్ల మనసు తెలుసుకోవటమనేది హాస్యాస్పదమవుతుందేమో."

"ఏదిఏమైనా నేను బాగా ఆలోచించి తీసుకున్న నిర్ణయం ఇది."

"ఈమె పేరు వసంత. శిరీషకి ఫ్రెండ్. ఈ మధ్య ఐ.పి.ఎస్. ట్రైనింగ్ పూర్తిచేసి ఇక్కడికి ఉద్యోగరీత్యా వచ్చింది"

"ఈమె భర్త నాలుగేళ్ళ క్రితం చనిపోయాడు. జబ్బు మనిషని తెలియనీకుండా కప్పిపుచ్చి పెళ్ళిచేసారు అతని తల్లితండ్రులు"

జీవితంలో ఎన్నో కష్టనష్టాలు చవిచూసి తను జీవించిన కొద్ది సంవత్సరాల్ని అధ్యయనం చేసిన ఈమె నా లైఫ్ పార్ట్‌నర్‌గా సరిపోతుందని మోడు వారిన ఆమె జీవితం చిగురింపచేయాలని, మీరు నాకు ఎటు పెళ్ళి చేస్తారని తెల్సు అవివాహిత స్త్రీని చేసుకొనే కన్నా ఈ వయస్సులో నాకు తగినటువంటి స్త్రీ ఈమె అని నిర్ధారించుకున్నాను. అమ్మా మీరు నిండు మనస్సుతో దీవిస్తారని నా ఆకాంక్ష అంటూ తల్లిదండ్రులకి పాదాభివందనం చేసాడు భార్యతో.

ఆ తల్లిదండ్రులకి మాటలు కరువయ్యాయి.




ఏమి దీవించాలో అర్థంకాలేదు. వారి దృష్టిలో కొడుకు హిమాలయాల కన్నా ఎత్తు ఎదిగినట్టు అనిపించింది. సురేంద్ర తల్లిదండ్రుల్ని ఒప్పించటానికి చేసిన ప్రయత్నం వృధాకాలేదు. అతని చెప్పేతీరు ఆ విశ్లేషణతో ఆ తల్లిదండ్రుల ముఖాల్లో మునుపటి సంతోషాన్ని చూస్తున్నాడు. వసంతలో వారికి శిరీష కనిపించింది.

— వాసిరెడ్డి సీతాదేవి